దేశంలో గంగమ్మ మం పై పరవళ్ళు తొక్కుతోందని గట్టిగా నమ్మే నిష్కళంక దేశభక్తుడు సంపంగి. ఆ గంగమ్మకి ఆనకట్ట కడితే భరించలేడు.

"యీనాటిదానాటిదా బాబు గంగతల్లి.... శుక్లాశారికాథమండి పారొ స్తన్నది.... ఊరూరా ఆయమ్మకి గుళ్ళూ, గోపురాలూ యెత్తించినా రంతే.... ఏటీ.... గవురుమెంట్ డు ఎంత్రబాగు లోడేటీ!" అంటాడు.

ఆ వూరికి సంపంగి సారాయ్ కొట్టే సెవెన్‌స్టార్ హోటలు. పండగొచ్చినా పబ్బమొచ్చినా, అయిదేళ్ళ సంబరాలొచ్చినా అక్కడే సందడి. పావులక్కడే నప్పుతాయి, పెద్దపావులం నోళ్ళక్కడే ఆవులిస్తాయి.

పొద్దు కూకుతోంది. బోర్లించిన సారా కప్పులా వుంది ఆకాశం. చింతారుకొమ్మల మీదా, నడి కొప్పులమీదా రంగురంగుల జండాలు జల్లాలు చేస్తున్నాయి వచ్చేపోయే జీపులు దుమ్మూ ధూళీ రేపుతున్నాయి.

బడ్డీముందు కుండపెంకులో కణకణలాడే బొగ్గులు రాజేస్తున్నాడు కరీంసాయిబు. దోర సెగమీద కవాప్పుల్లలు తిప్పుత న్నాడు.

కైపెక్కి మిసిడిపడుతోంది సంపంగి బడ్డీలో గేసులైటు.

"రాక్షసులూ, దేవతలూ రెండు పార్టీలయి పోయార్రా సంపంగీ!" క్రమెక్కి బడ్డీలో అడుగుపెట్టేరు సోమయాజులుగారు.

బొద్దుగా కుచ్చెళ్ళుపోసిన పొందూరుకద్దరు పంచా, అరచేతుల పొత్తు చొక్కా, మెడలో తొంగిచూసే సన్నని రుద్రాక్షలా — జట్టీ జమానులాంటి మనిషి. పండు తమలపాకులా వున్నాడు.

పెరట్లో పందిరేపి ఏపుగా పెంచిన సోమలత చిగుళ్ళ స్వయంగా తుంపి, నంచి, రసం పిండి, వాసనగట్టి, వడబోసి, వెన్నెల్లో ఆరబెట్టి ముచ్చటగా దేవతలతో సేవించిన ఇంట్లో పుట్టేడు. తరతరాల యజ్ఞయాగాల పాయసం యాజులుగారు.

సోమరసంతో చురుకెక్కిన చూపులూ, పదునెక్కిన పలుకులూ, పురాణాలు పుక్కిలించిన పురుషుడాయన.

పలుకాడితే పదిమంది చెవులు దొప్పలు చేసుకుని మరీ వింటారు.

"నయిసేయిండి బాబూ .... లేటయిపోనాదు...." మిసమిసలాడే బంగారం గొలుసు బిగించిన వాచీ చూసుకున్నాడు సంపంగి.

ఉంగరాల పొళ్ళతుడుచుకుంటూ—కలిమి చూసుకుని చివ్వునరేగ తోటకూరకాడలా లేచి నించున్నాడు.

"అదికాదురా సంపంగీ!" చిక్కులో పడ్డట్టు తటపటాయిస్తున్నారు యాజులుగారు.

"అందిల యిద్దూరవేటి బాబూ.... కూకుదోండి...." బల్ల ముందుకితోసి బెంచీమీద చోటుచేసేడు సంపంగి.

"ఒకే తండ్రి బిడ్డల్రా...."

"అయితే నేటి బాబూ .... సొత్తుకాడ అన్నేటి తమ్మేడేటి.... పార్టీ నేకపోతే పెజా సోమ్మెలవేటండీ .... ఎంపకాలుంటీనే గందా పంపకాలూ .... మరప్పుడే గంగతల్లి పొంగుద్ది" పైమీద గుడ్డతో గాజు కప్పు తుడుస్తూ "నాటాబాటిలిప్పమంట్రా" అన్నాడు సంపంగి.

"ఏదేనా నీచే.... నీ సరదాయే.... చూసుకోరా."

"సిత్తం సిత్తం" కప్పు ముందుంచి బాటిలు కార్కు తీసేడు సంపంగి.

నురుగు తేరుతోంది మధువు. పడుచుపిల్లలా సుళ్ళతిరిగి సిగ్గుపడుతోంది.

"చిలికి చిలికీ.... చివరకి వాళ్ళ తగువులూ...." కప్పు అందుకున్నారు యాజులుగారు.

"అమృతం సిందించినాయి" మాటందుకున్నాడు సంపంగి.

"ఓ అడుగు ముందేసేవురా.... అంతకు ముందు కాలకూటం సెగలు కక్కిందిరా...."

"నేనేడుపండు సేసీసి .... యీస్పరుడు బాబు మింగీసినాడుగందా...."

"అవున్రా.... లోకరక్షకుడు విషాన్ని దిగమింగేడు.... అమృతం మాదంటే మాదని పంపకాల్లో కుమ్ములాడుకుచస్తున్నారు వీళ్లు"

"ఎవులండీ!" గర్జిస్తూ జీపాపి లోపలికొచ్చేడు మునసబునాయుడు.

"రాక్షసులూ.... దేవతలూ...."

"ఆల్లెందుకొచ్చినారండిప్పుడూ!"

"సంపెంగేదో అడిగితేనూ .... ఊం.... ఎలావుంది మన బలగం?.... ఏవంటున్నారు!" ఆరాలు తీసేరు యాజులుగారు.

"ఆ.... యాతపేట నా కొడుకులు.... సెడ్డజిత్తులు మారోల్లుబాబూ.... దొంగెదవల - మీమడి సెక్కలాల్లే దున్నుతన్నరు.... ఏం సేస్తారో ఏటో.... బారవంతా మీమీదే యెట్టినాను...."

వేరే చెప్పాలా నాయుడూ అన్నట్టు చూసేరు యాజులుగారు.

"ఒరే సంపంగ్గా! సివంచలంగాడేడ్రా.. సద్దికూడు మింగి జీపట్టుకు సెక్కేసినాడు.... ఊడద్దేటీ.... ఎదవనిరాగానే ఆపడమను.. యాజులుగోరూ .... తవురిదయ .... యిన్ని మాటలు సొప్పక్కన్నేదుమరి .... ఒస్తాను బాబూ...." వంకదణ్ణంఒకటి విసిరి జీపెక్కి బుర్రుబుర్రు మనిపించేడు మునసబునాయుడు.

"లెక్కసూత్తారేటి ఏలోన్రు.... పొద్దేటి వార్కర్లు రొండొందలట్టీసినారు .... ఎంట్రా అంటే తవుర్ని అడగమన్నరు" చేతులు నలిపేడు సంపంగి జీపుదగ్గర నించుని.

"అమ్మ దొంగెదవల్లారా .... పొగులెల్లా యియ్యి తాగేస్తన్నయి.... పొద్దేల యీ యెదవలు తాగేస్తన్నరూ.... నానెక్కడ తెచ్చిదిరా. తన్నీగల్నెదవా.... యీపాలి ఓపినావంటే...."

విసుక్కుని చక్రంమీద చేతులదుముకున్నాడు మునసబు.

"మద్దిన నానే దొరికినానేటండీ.... తురకోడ్నేటన్నేక సెట్టిమీద యిర్సుపడి నాందగ్గిటమ్మోరు.... నానే దొరికినా నేటండీ...." గొంతుక పెంచేడు సంపంగి.

తగ్గేడు మున్సబు.

"రేపొపద్రా" తుబుక్కున చుట్టపీక ఉమ్మేసి ఒక్క వూపులో జీపు లాగించేసేడు.

"ప్రజలంటే దొంగెదవలా మునసబూ:

....జీ త్తులమారోళ్ళా" నాలిక ీ పావు(లా పెదాలు తుడుచుకున్నాడు యాజ ులుగారు.

కసిగా సీసా అందుకున్నారు

"ఎర్రిబాగులోల్లు" సీసా ెక్కున్నాడు సంపంగి.

"పాడావు(రా ....... కా ంధేనువులు" పక్కున నవ్వేరు యాజులు.


"ఒప్పేసుకున్నాను బాబూ .... మజ్జిలో ఒగ్గేసినారు కత...."

"వ రో పెగ్గెయ్యి మరీ....మధ్యేమధ్యే పానీయం.... ఊం(...." కప్పు ముందుకి చాచేరు.

"ఉచ్చుకోండి."

"పుర్నవో్వ....ఊం(...."

"స్సెస్సె! .... మన(వుచ్చుకోం బాబూ మాయాడదంపితేగాని పచ్చిగంగే నా ముట్టను యిది బిగినెస్సు బాబూ....బిగినెస్సు.... తె గుండి సెయ్యాల....గంగతల్లి జోలికెల్లి సంపంగ్గోడు .... తప్పటడిగేస్తే అగ్గయిపో తల్లి" ముక్కు మీద వేలేసుకుని గారపళ్ళు బయటపెట్టి నవ్వేడు సంపంగి.



కోరనవ్వు నవ్వి ఓరకంట చూసేరు యాజులుగారు. గబుక్కున సీసా లాక్కుని ఎత్తి గడగడ గుక్కలు పడుతున్నారు.

ఉబికే జన్మాంతర సంస్కారంలా సీసా నందుకోవాలని ఉబలాట పడుతున్నాయి మెడలో రుద్రాక్షలు.

"బేసోయాజులు బాబూ .... రాలుగాయి నడుంవూ....సీసాకాయి పీకా ఒట్టుకోవాలన్నారు. ఒడుపు సూపి అందుకోవాల" సీసా లాక్కోబోయేడు సంపంగి.

గడుసు ముండాకొడకా అన్నట్టు నవ్వి తిరిగిపోయి తప్పించుకుని "ఉండసీరా.... మధ్యేమధ్యే కథ నడవాలా...."

"పిత్తం పిత్తం...." ఏం చెయ్యాలో తోచలేదు సంపంగికి "అవర్తం అయిందింది.... తగువెలా తెల్లారింది బాబూ...." అన్నాడు.

"చీరసింగారించి గజ్జ ఘల్లుమనిపించేదు గుండెలు ఝల్లుమన్నాయి వెర్రివెధవలకి."

"ఒవులూ?"

"విష్ణుమూర్తి."

"ఓసోసోసి."

"కన్నుగీటేడు. చిత్తైపోయేరు."

"ఆదేసికం కట్టినాడన్న మాట."

"వాళ్ళమధ్య మరి ఆవిడే మొగాడూ.... మొనగాడూను" నవ్వేసేరు యాజులుగారు "చంకలో కుండెట్టుకుని చుట్టూ తిరిగి వాలు చూపులు విసిరింది."

"సారాకుండే! మరింకేటి గల్లంతయి పోయుంటది... గంగతల్లంటేటి సిమ్మదేవుడికేనా యెత్తించేస్తది రిమ్మతెగులు."

"ఒరేఒరే నీ అసాధ్యం కూలా అమృతంరా....సారాకాదు సంపంగీ!"

"సురంటేటండీ .... మనసారా కాదేటి? సారాలేందే పార్టీలేంటీ పెజాసోమివేటి?"


"బాగా చెప్పేవురా సంపంగీ....ఎలక్షనంటే ఏవిటి మరీ....మూడు పుంజులూ ఆరు కాయిలూ."

"అద్దదీ బాబకందుకున్నది.... మతులోయి కూలబడిపోనారవ్వ మాట ఎర్రెదవలు."

"అంతలా దిగదుడిచి పారేకు సంపంగి. అంతోయింతో తెలివున్నవాళ్లు వాళ్ళలోనూ వున్నారు. రాహుకేతువులనీ రాక్షసుల పార్టీ వాళ్లు....కన్నుగీటు కనిపెట్టి....వేషం మార్చి దేవతల పార్టీలో కలిసిపోయేరు.. దోసిలిపట్టి చుక్క రుచి చూసేరు."

"అం....!"

టపాకాయ పేలనందువల్ల ....



....ప్రమాదం ప్రక్క పేజీలో

"సూసీడూ .... చందమామా....పసిగట్టి సేరీ నాటకం...."

"ఏం చేసేరూ?"

"విష్ణుమూర్తి చెవిలో ఊదేసేరు .... అంతే... అమృతం పీక దిగకముందే.... చక్రం విసిరేసేడు. మొండేలు తెగిపడి విల విల తన్నుకున్నాయి .... అమృతం రుచి చూసేయి మరీ.... లేచినిల్చున్నాయి.

"అమ్మో!"

"ఊసకుంటాయా. పగబట్టేయి. ఒరే సూరిగా సెంద్రిగా పండగల్లో మీ పని పడతాం మింగేస్తాం అన్నాయి."

"అంటే...."

"వెలుగుని మింగేస్తాంవన్నాయి....అందుకేరా మరీ....అయిదేళ్ళ సంబరాల్లో కూడా వెలుగుకీ వెన్నెలకీ గ్రహణం పడుతోంది."

"ఏటిబాబూ....మీరు సెప్పేదీ ఎక్కడో తగలంది....కండుజల్ల కంగుమంటోంది."

"తగుల్తుందిరా తగుల్తుంది" తూగుతున్నాడు యాజులుగారు.

"పట్టుమీదున్నడు బాబు ...ఏటయిందీ" అని సీసా లాక్కున్నాడు సంపంగి.

"ఏటయిందా! యీల్లెమ్మా సిగ్గొయ్యా" ఫరఫరలాడుతూ వచ్చేడు సింహాచలం. జీపాపి జిగురుడబ్బా, పోస్టర్లూ మోసుకొచ్చేడు.

"ఏటయిపోనాదిరా .... గంగిల్లెత్తిపోతున్నావా...." యీసడింపుగా చూసేడు సంపంగి.

"పాపపాటేరా...." యదాలాపంగా తీసుకున్నారు యాజులుగారు.

"గొంతు కార్చుకుపోతుంది .... తడుపు ముందు."

"జీపట్టుకు మునిసేబు కాడికెలిపో.... దొక్క సించేస్తాడంట ఎక్కడికెళిపోనావు."

"సికారు కెలిపోనేనొట్రా...యెలక్సనాపీసు కెల్లమన్నాడుగందా.... ఎల్తాలెహె....ముందు సుక్కొయ్యి."

"డబ్బులున్నయ్యా."

"నేకపోతే" గ్లాసందుకోబోయేడు.

"మండలిరిసీగల్లను" చేతిమీదకొట్టి గ్లాసు లాక్కున్నాడు సంపంగి.

"ఏట్రోరి సీలుగు తన్నావు....మునిసీబు నాయిడు వొర్కర్ని....వోస్తావా....బడ్డీ పెల్లగించినా .... నీ యబ్బ సొమ్మంట్రా .... ఒయ్యిరా...." రెచ్చిపోయేడు సింహాచలం.

"సంపంగీ!....ఒరే ఒరే...." మధ్య కొచ్చేరు యాజులుగారు "బొత్తిగా యింగితం లేదురా నీకూ....నాయుడు చూస్తానన్నాడు గదా....యిచ్చిపంపు....యింతరాద్ధాంతంవా?" సద్దుబాటు చేసేరు సింహాచలం భుజంమీద ఆప్యాయంగా చెయ్యివేసి.

కుక్కిన పేనులా కూర్చుండిపోయేడు సింహాచలం.

"మా సిరతపులిగానీ యిటురాలేదు గందా బాబూ...." బెదురు చూపులు చూస్తున్నాడు.

"చిరతపులా!" తెల్లబోయేరు యాజులుగారు.

"ఆడింటి ఆడదిబాబూ. యీదిలో ఎకాసి




కాలాడతన్న డెదవా."

"హోరి వెధవన్నా .... ంత భయం వెందుకురా."

"ఏటో బాబూ...."

"మగాడివి....వీధి సరదాఁ ంటాయి. వీధి వీధే, యిల్లిల్లే పుచ్చుకోరా...."

"తవుంరో" బల్ల దిగిపోయి యాజులుగారి కాళ్ళదగ్గర కూచున్నాడు సింహాచలం.

"ఏం చేస్తాం. సింహాచలం పాపం సరదా పడుతున్నాడు. మరో పెగ్గెయ్యరా సంపంగీ!"

మాటు కట్టినట్టు సింహాచలం భుజాలమీద చెయ్యేసేరు యాజులుగారు.

"తవుంథూ .... ఒవులిపక్క బాబూ.... ఒవులుకెయ్యాలి...." అనుమానంగా గోడల వేపు చూసేడు సింహాచలం.

వీసం గొరిగిన పిల్లిలా చూసేరు యాజులుగారు. బెంచిమీద యిటూ అటూ ఒదుగుతూ.

"సారాదగ్గరే వచ్చిందిరా తగువంతా" మాట మళ్ళించేరు.

"ఏం తగువు బాబూ" మోకాళ్ళెత్తి ముందుకి వంగేడు సింహాచలం.

"ఉండెహె....పానకంలో పుడకనాగ.... మజ్జికొస్తడు .... రెడ్డొచ్చినాడుగందా మొదలాడాం...." విసుక్కున్నాడు సంపంగి.

"ఒరేఒరే నా కొడకా మజ్జికొచ్చినావంటే మక్కలిర్సిగల్ను .... బడ్డీ యిడిపించియ్యలేటి....ఏటనుకున్నవో .... తెగపేల్తన్నవ" మీదకురికేడు సింహాచలం.

"ఒరేఒరే....ఉండంట్రా ...," యిద్దర్నీ విడదీసేరు యాజులుగారు.

"సురదక్కించుకుని సింహాసనం ఎక్కేరు దేవతలు....తాగంససేమిరా అని అడవులు పట్టేసేరు రాక్షసులు" కథ సాగించేరు.

"ఏటేటీ....సురంటేటండే..." అన్నాడు సింహాచలం.

"సురంటే....మన సారాగదరా సంపంగీ దాన్నాశ్రయించేరు .... గద్దెక్కేరు .... సురులయ్యేరు....మాకొద్దన్న వాళ్ళంతా అసురులయ్యేరు."

"అసురులంటే ఒవులూ?"

"రాచ్చసులు...పాపం అడవులట్టీసినారు" మధ్యలో ముందుకొచ్చి పూరించేడు సంపంగి.

"ఒరే సింహాచలంవూ?"

"బాబ్బాబు."

"మరయితే మునిసీబునాయుడు సెగ్గాలంటావా వద్దంటావా?"

అన్నిరకముల

ప్రింటింగు పేపర్లు

బోర్డులు

కాలికో క్లాత్

మరియు

ప్రింటింగ్ ఇంకులు

సరసమైన ధరలకు దొరుకుచోటు

**LIBERTY PAPER STORES**

44/2, ANDERSON STREET

**MADRAS - 600 001**

Phone : 21602 (P-P)

సూటిగా కళ్ళల్లోకిచూసేరు యాజులుగారు.

"అయ్యిబాబోయ్ ....ఆరిపె ట్టియేగందండీ మావంతా...ఆరికోసం వేగందా యీ శాకిరీ."

"మరి సంపంగిబడ్డీ ఊడపీకించేస్తా నంటున్నావూ?"

"ఏటిబాబు మీరనేదీ....?" బుర్ర గోక్కు న్నాడు సింహాచలం.

బడ్డీవెనక పాకముంజూరు ఽ రజరలాడింది. జడుసుకున్నాడు సింహాచలం.

"సురులై సింహాసనం ఎక్కుతారా.... అసురులై అడవులపాలవ తారా? ఆలో చించుకోరా వెర్రిమొహ ం వ' నవ్వేసేరు యాజులుగారు.

చెళ్ళుమని తగిలింది.

తెల్లబోయేడు సింహాచలం

"అద్దదీ సంగతి....ఎదవ ్న రెదవ....బడ్డీ ఊడబెరికించేస్తాడంట .... పె ంసగోడు .... శంకరగిరి మన్నేలు పట్టీ ్లు" అందు కున్నాడు సంపంగి.


కొ త్త సీసాబిరడా డుబ్ వ నిపించి బొటన వేలితో మెడ్డించి

"ఉచ్చుకోండి బాబూ ... మద్దేమద్దే పానీయం" పక్కున నవ్వేడు సంపంగి.

"ఒరే ఒరే .... మం త్రాలు చదువు తున్నావురో...."

"తవుంరి సలవుండాలి ీనీ....మంతరా లేటి బాబూ" సరదా పట్టలేక పోయి "తవం లాటోల్లకెరిక గంగతల్లి యిల ర....యాబొకిలీ పెదవలకేంటెరిక?" సీసా అందించేడు సంపంగి.

టపాకాయ పేలనందువల్ల ....



....ప్రమాదం ప్రక్క పేజీలో

పంచ బరబరలాడింది. అడుగులు దడదడమన్నాయి. సింహాచలం గుండె దడ దడ లాడింది.


"ఓర్నాయినో...." అని గావుకేక పెట్టి, "సిరతపులి సిరతపులి" అంటూ బెదిరిపోయి చెంగుమని ఒక్క దాటుదాటేడు.

కళ్ళప్పగించే నిలబడిపోయేరు సంపంగి యాజులూ.

"సిరతపుల్నంట్రా!....సావాటెదవా!"

కంపరం వెత్తిన కాళికాదేవిలా ముందు కొచ్చింది అచ్చెమ్మ.

మొగుడి జుత్తు గుప్పిట్లో గుంజి పట్టుకుంది.




నుసారే నిప్పులమీద పొగలాగ చింపి జుత్తు రేగుతోంది. మాసిన ముంతకొప్పుమీద బంతిపూవు భగభగమంటోంది. చింతపూల రవిక చివంచివంలాడుతోంది. చిరుగుల మీద అద్దంపూలు కుచ్చెళ్ళలో ముడుచు పోయి బొడ్డులో నలిగిపోతున్నాయి. ఊ పోసిన నల్లసేనపు బొమ్మలా బడ్డీముందు నిలబడింది.

"నిచ్చేపంనాటి నారీ ఒగ్గేసి....మూన్నాల్ల ముచ్చటకోసం కూలికి కుదురుకున్నావంట్రా జులాయి చచ్చినోడా....యిదంట్రా నిర్వాకం మూన్నాల్ల పొద్దయింది నీకేటి కొంపాగోడూ నేదంట్రా .... యిందంటందంట తారట్లాడ తన్నవూ....పిల్లాజెల్లా ఏద స్తేనానేక....ాగి తందనాలాడతన్నావా?....ఆం..." శివాంలె త్తి పోతోంది అచ్చెమ్మ.

"ఓలుండే యిడిసిపెట్టే....స త్తన్ననా" గిజాయించుకుంటున్నాడు సింహాచలం.

"ఏవింటే అచ్చీ!....ఏవింటేనీగావిండం.. హవ్వ! యిలా వీధినపడొచ్చా?"

మందలించబోయేరు యాజులుగారు.

"హవ్వ! నువ్వేనా యాజులుబాబూ! .. నీపులుకేటీ....యీ సావాసా లేటీ?"

"ఏమేంవ్! .... ఏవింటే యీరంగేస్తు న్నావూ...." హుంకరించేరు.

"ఋసలుకొడతన్నవేటయ్యా .... నోరూ వాయీ లేని మీ యాడమడిసి ననుకున్నవేటి.. మా తల్లి కక్కనేక మింగనేక....కు




పోతంది....లచ్చిందేవిలాటి తల్లి....నిలు ల్లా ఒల్సిపి బోడి బొంగడం సేసీసి వు గందయ్యా."

"ఒసే అచ్చీ!....ఊరుకుంటుంటే (తి మీరిపోతున్నావు....ఆడదాని కింత పొగర?"

"ఆడేటి మగేటి బాబూ?....సుద్దులె పు తన్నవూ! .... యిందాకటి నుండింటన్న ను బాగోతం....ఏటినాయినా....సారా నేకపి తే పింవ్వాసన( వెక్కనేవా?....నాన్నాయి(న నాయినే....ఎక్కినావుగందయ్యా సంపంగ డి సారాకొట్టు....మీ సదుగులు సంతకెల్లా..." నోరు నొక్కుకుంది అచ్చెమ్మ.

"మజ్జిన నన్నెందికే యీడు స్తన్నవూ.... ఆ( .... పేట్రేగిపోతున్నవు నంజికానా?" చొక్కా చేతు రెత్తి బడ్డీ కిందకి వురక బోయేడు సంపంగి.

"ఒరేసంపంగీ!....తొ త్తుకొడకా! ఏట్రా అంటున్నవూ? ఓలొగ్గే యీడిపని పడతానూ" గింజుకున్నాడు సింహాచలం.

"బడ్డీముందు గలాటా ఏటే....పోతావా యీడ్సిమంటావా?" బడ్డీ దిగబోయేడు సంపంగి.

"నోర్మయ్యిరా సావాటు చచ్చినోడా.... నువ్వా మడిసివేనంట్రా .... యీడిపించేస్తా డంట మొనగోడు....సానికొంపలెట్టీ సారాబడ్డీ లెట్టీ....బతికే యెదవా! నువ్వా సొపొచ్చినా వంట్రా....యీ సన్నాసెదవల్ని యెర్రిబాగు లోల్నిసేసి....కల్లిబొల్లి కబుర్లాడి....కాకమ్మ కతల్సెప్పి....నాటకాలాడతన్నరూ....తూ.... పడుసుకున్నెదవా...." గాలిగుమ్మిలా సుళ్లు తిరిగిపోయిందచ్చెమ్మ.

"ఓలొగ్గేస త్తన్ననూ...." విడిపించుకో బోయేడు సింహాచలం.

"సీ....చచ్చినోడా...." మొగుడిమీద ఒక్కగుమ్కి యిచ్చింది.

"ఒరేఒరే సంపంగీ!....ఆడదిలా బరి తెగించి....వీధినపడి..అందులోనూ మనూళ్లో హవ్వ! బుద్ధి పుట్టెరిగి....యింత విడ్డూరం చూళ్ళేదురా....యింకెక్కడి ధర్మం?....దాని కున్నదే ఒంటికాలు....అదీ విరగ్గొట్టీసింది అచ్చి...."

కచ్చ సద్దుకుని బయల్దేరేరు యాజులుగారు.

"మీరొల్లకోండి బాబూ....దీని ఆగడ( వేటోసూ త్తనూ...." ముందుకి దూకబోయేడు సంపంగి.

"లాభం లేదురా సంపంగీ....కాలముదిరి పోయింది....రాజ్యం మారిపోతోంది...." సంపంగి భుజంపట్టి, వెనక్కి లాగేరు.

"ఏరాజ్జి(వేనా....మా బతుకులింతేగంద బాబూ....యిలాగే సల్లారిపోతన్నయి...."

పూనకం తగ్గి చల్లబడుతోందచ్చెమ్మ.

"ఎలక్స నొచ్చినకాడ నుండి సూ త్తన్నం బాబూ.... యీయెదవలు ఒంటిమీద తెలి వుండి ఒక్క పొద్దేనా యింటికాడ తొంగు డున్నారా...."

తలొంచుకుంది. పైట చెంగుతో కళ్లొత్తు కుంటోంది.

"రాక్షసులు రాజ్యం చేస్తున్నార్రా సంపంగీ!"

పొడుచుకొ స్తున్న చుక్కలు లెక్కబెడు తున్నారు యాజులుగారు.

"హుం( .... రాచ్చసులొవులో దేవుల్లొ వుల్లో....మాకే టెరిక బాబుల్లాలా .... నత్తా నావా స త్తన్నం."

బొడ్డుమీది కుచ్చెళ్ళు కిందికి దించింది.

చీరచిరుగుల్లో కన్నీళ్ళింకిపోతున్నాయి.

"ఊ( కదలవేం....దిక్కుమాల్నోడా."

మొగుణ్ణి బరబర యీడ్చుకుపోయింది అచ్చెమ్మ. *

నాణ్యమైన బంగారు నగ(లకు
నమ్మకమయిన వెండి సామానులకు

ఎస్. గురవయ్యశెట్టి అండు సన్స్

36, త్యాగరాయ రోడ్డు (పాండీబజారు)

టి. నగర్, మద్రాసు - 600 017

స్థాపితం : 1931    ఫోన్ : 446962

'మా 'కల్పతరు' నగల సేవింగు స్కీములో సభ్యులుగాచేరి లాభం పొందండి.'